మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 25 జనవరి 2025 పేజీలు 8


## తాగునీటి సమస్యను
# శాశ్వతంగా పరిష్కరిద్దాం

- పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- పర్యటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** గద్వాల మున్సిపల్ పరిధిలో వచ్చే 50 సంవత్సరాల వరకు త్రాగునీటి సమస్య తరతకుండా అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలో నదిఅగ్రహారం ఫిల్టర్‌బెడ్ వద్ద అమృత్ 2.%ా% పథకం ద్వారా మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులకు గద్వాల్ స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.ఆర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం అత్యంత ప్రధానమైనదని, గద్వాల్ మునిసిపాలిటీలో తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద రూ. 63.25 కోట్ల వ్యయంతో నీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 28.75 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం మరియు మున్సిపల్ సంస్థలు రూ. 34.50 కోట్ల భాగస్వామ్యంతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే 50 సంవత్సరాల వరకు గద్వాల్ పట్టణ ప్రజలు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టు పనులను అత్యుత్తమ నాణ్యతతో, శాస్త్రీయ పద్ధతుల్లో ప్రణాళిక బద్ధంగా చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమాల కింద ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. రైతుల కోసం రూ. 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ ల వరకు ఉచితంగా విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం సబ్సిడీ వంటి పథకాల గురించి మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో, ఆర్థిక భారం తగ్గించడంలో, సమాజంలో సమగ్ర అభివృద్ధిని కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలులోకి వచ్చిందని, గద్వాల్ పట్టణ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా లక్ష్యంగా ఇది రూపుదిద్దుకుందన్నారు. సాంకేతికతను ఉపయోగించి నీటిని లిఫ్ట్ చేయడం,పైపుల ద్వారా ప్రతి ఇంటికి మిగతా 2లో



## అర్హులైన ప్రతి పౌరునికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి పౌరునికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వేపూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు జనవరి 26న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూములకు రైతు భరోసా అందించడంతో పాటు, వంద శాతం రేషన్ కార్డులు అందించడమే లక్ష్యమని వివరించారు. రేషన్ కార్డుల విషయంలో సర్వే ఆధారంగా నివేదికలు సేకరించారని, గతంలో మీ సేవలో దరఖాస్తు చేసిన వారు కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామని వెల్లడించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ విజయవంతంగా జరుగుతోందని పేర్కొన్నారు, గ్రామసభల నిర్వహణను విజయవంతంగా కొనసాగించడంపై అధికారులు, ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించడానికి దోహదపడతాయని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను నాయక్, తాహసిల్దార్ ఇబ్రహీం, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# సమస్య ఉంటే పక్కకు తప్పుకునే వ్యక్తిని కాదు

### - ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** పారదర్శక పాలన కోసం గ్రామసభలని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు మండల పరిధిలోని ఎదుట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు పాదదర్శక వంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇందుకు అధికారులు పనిచేస్తారని తెలిపారు ప్రజల సమస్యలు ఉంటే పక్కకు తప్పుకునే వ్యక్తిని కాకుండా పని చేసి పెడతారని ఎమ్మెల్యే అన్నారు పదవి వచ్చిందంటే ప్రజలను పట్టించుకోకుండా తిరిగే వ్యక్తిని కాదని ప్రజల్లో ఉండి పనిచేసే పెడతానని అన్నారు గత పదేళ్లుగా టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదని గ్రామాలలోని నిరుపేదలకు ఒక్కరేషన్ కార్డు కానీ ఇండ్లు కానీ ఇవ్వలేదని నేడు నిర్వహించే గ్రామసభల్లో రేషన్ కార్డుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవరు నిరాశ నిస్పృహకు లోను కావద్దని ఎమ్మెల్యే వివరించారు ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పని ఎమ్మెల్యే హెచ్చరించారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ లబ్ధి పొందాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ జైపాల్ రెడ్డి మెడికల్ రాజు విష్ణు తాసిల్దార్ తిలక్ రెడ్డి అరేయ్ యాదయ్య తదితరులున్నారు

# ఆ నలుగురే .. తెలంగాణ విధ్వంసానికి కారణం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కల్వకుంట్ల కుటుంబంలోని ఆ నలుగురే తెలంగాణ విధ్వం సానికి కారణం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధ్వజంఎత్తారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో చేస్తున్న అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి అర్థం అవుతుందని, ముఖ్యమంత్రి, మంత్రివర్గం సభ్యులు, ఎమ్మెల్యేలు ప్రజల మధ్యే ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నారని ఆయన అన్నారు. 11000 గ్రామాల్లో గ్రామ సభలు విజయవంతంగా జరిగినట్లు ఆయన చెప్పారు. దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక లక్ష 78 వేల కోట్ల రూపాయలకు ఒప్పందాలు చేసుకోవడంతో భారతదేశం ఆశ్చర్య పోయిందని, 2018-2023 మధ్య బిఆర్ఎస్ పార్టీ తెచ్చిన పెట్టుబడులు కేవలం 25 వేల కోట్లే అని, అదే 14 నెలల వ్యవధిలో 2,19,182 కోట్ల రూపాయల పెట్టుబడులు రేవంత్ రెడ్డి సారథ్యంలో, తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఇక్కడ దోచుకున్న సొత్తు అక్కడ దాచుకోవడానికి విదేశీపర్యటనల పేరుతో కేటిఆర్ విదేశీ పర్యటనలు చేశారని ఆరోపించారు. మొదటి సారి ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనలో 40 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అప్పుడు కూడా బిఆర్ఎస్ పార్టీ పేయిడ్ చానల్స్ ఎన్నో కథనాలు ప్రసారం చేశాయని ఎద్దేవా చేశాయని, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కంటే కూడా అధికంగా పెట్టుబడులు మన తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నాయని, అందుకు కారణం కూడా లేకపోలేదని నిజాయితీ తో కూడుకున్న పాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం పైన పాలకులకు ఉన్న ఆకాంక్ష వలన మనకు పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు 24 గంటలు కష్టపడుతున్నారని, అందుకే పెద్ద మొత్తంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు. హైదరాబాద్‌లో ఎంఓయులు చేసుకొంటే ప్రపంచస్థాయిలో మన సత్తా ఎవరికి తెలియదని, ప్రపంచ వేదికపై ఒప్పందాలు చేసుకొంటే ఇన్వెస్టర్లకు నమ్మకం పెరుగుతుందనే విషయం కూడా కేటిఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే మన తెలంగాణ బిడ్డలకు 50 వేల ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తెస్తున్నా , స్పోర్ట్స్ యునివర్సిటీ తెస్తున్నా సహించలేకపోతున్నారని మండిపడ్డారు. మన తెలంగాణ బిడ్డలు ఒలింపిక్ లో పతకాలు సాధించాలంటే హేళన చేస్తున్నారని, అవకాశాలు కల్పిస్తే తెలంగాణ బిడ్డలు ఏదైనా సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో

## రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా హెల్మెట్ల పంపిణీ చేసిన మహేంద్ర షోరూం సీఈవో



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ఈరోజు శ్రీ జయరామ ఆటోమోటివ్స్ ప్రవేటు లిమిటెడ్ మహబూబ్‌నగర్ మహీంద్రా ట్రాక్టర్ ఎండి. బెక్కరి రాంరెడ్డి, సీఈవో ఎన్. సరసయ్య, జిఎం రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పోలీస్ స్టేషన్ సిబ్బందికి హెల్మెంట్ లను పంపిణీ చేశారు. డియస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెంట్స్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సీఐ రవీందర్, ఎస్.ఐ రమేష్, మరియు షోరూం సిబ్బంది,ఉమ్మడి జిల్లా సేల్స్ మేనేజర్ సూరం శ్రీధర్ రెడ్డి, డియం మహమ్మద్ పాషా, అచ్చంపేట బ్రాంచ్ మేనేజర్ ఇంజమూరి రమేష్ మరియు అచంపేట్ మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి : కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఏడవ వార్డులో వార్డు సభ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక వివరాలు వార్డు సభ ద్వారా అధికారులు ప్రజలకు వివరించారు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఇంతటితో పూర్తి కాదని నిరంతర ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు, వార్డులోని ప్రతి ఒక్క అర్హునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని వార్డు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, రామ్ పర్వతాలు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ముదిరాజులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - ఎ.కాంత్ కుమార్ మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలంలోని జజపూర్ గ్రామంలో మత్స్య కారులు చేపలు పట్టి హైదారాబాద్ మార్కెట్ కు ఎగుమతి చేశారు ఈ సందర్భంగా కాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది కాబట్టి ఆ పథకం ద్వారా చేపపిల్లలనుచెరువులలో విడిచిపెట్టడం తద్వారా ముదిరాజులకు ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా అవకాశం ఉంది. తెలంగాణలోని మత్స్య కారులు చేపల పెంపకం విషయంలోనూ, పంపిణీ విషయంలోనూ సాంప్రదాయ పద్ధతులకు బదులుగా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న కొత్త విధానాలను అలవర్చుకోవాలని ముఖ్యంగా చేపల మార్కెటింగ్ విషయంలో ముందుండాలని అన్నారు. తెలంగాణలో పెరిగినటువంటి చేపలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్నందువల్ల గ్రామీణ మత్స్య సహకార సంఘాలు అది వినియోగించుకున్నప్పుడే మత్స్య కారులు లక్షాది కారులు కాగలుగుతారని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ కాంత్ కుమార్ తెలిపారు. ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు గుడిసే వెంకటప్ప ఉపాధ్యక్షులు ములింటి రాజు, మాజీ సర్పంచ్ బాల నరసింహులు , నీలి శేషప్ప తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవంలో బహుమతులు ప్రదానం చేసిన డీఎస్పీ





**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిడోత్సవ్ కార్యక్రమంలో స్వామి వివేకానంద, సరస్వతి ,నేతాజీ సుభాష్ చిత్రపటాలకు పూలమాలవేసి పూజాకార్యక్రమం నిర్వహించి డిఎస్పి లింగయ్య, డా. రాజేశ్వరరెడ్డి, ఏబీవీపీ విభాగ్ ప్రముక్ రామచందర్ కార్యక్రమం ప్రారంభించారు. ముక్య అతిథి డి.ఎస్.పి లింగయ్య కార్యక్రమాన్ని ఉదేశిస్తూ ప్రస్తుతం నేటి సమాజంలో విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఓడినవారు కృంగిపోరాదని మరింత పట్టుదలతో ప్రయత్నించి గెలుపొందాలని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో బాగా రాణించి జాతీయస్థాయిలో ఆడాలని డీఎస్పీ తెలిపారు. అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయరాదని 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ చేయాలని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటినుండి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఖేలో భారత్ క్రీడోత్సవం క్రీడా పోటీలు ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడులను దూరం చేసుకుంటా శారీరక దృఢంగా అవుతారని జాతీయ స్థాయి క్రీడలు గెలుపొంది భారత్ దేశ పేరు విశ్వవ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు. ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ రామచందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ వారి జయంతి సందర్భంగా క్రీడోత్సవం అనే కార్యక్రమం తీసుకొని రావడం వలన విద్యార్థులు మానసిక శారీరకంగా దృఢంగా ఉంటారు. నేటి సమాజం లోని విద్యార్థులు, మొబైల్ గేమ్స్ కు అడిక్ట్ , డ్రగ్స్, మత్తుపదార్థలు బారినపడకుండా వారిని సరైన మార్గంలో ముందుకు సాగేలా గ్రౌండ్ గేమ్స్ కు ఆడటం వలన వారికి అన్ని విధములుగా దృఢంగా ఉంటారనే నేపథ్యంలో క్రీడలు నిర్వహించారు అన్ని చెప్పుకోచారు. ప్రపంచానికి జ్ఞాన భిక్ష పెట్టిన దేశమని విదేశీయులు వందల సంవత్సరాలు దోచుకున్న తరగని సంపద మన దేశం సొంతమని అలాంటి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కొన్నిశక్తులు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని పోరాడాల్సిన బాధ్యత ఈ దేశ యువతరం మీద ఉన్నదని అన్నారు. సర్వమత సమ్మేళనంలో మానవతాతత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ధీశాలి స్వామి వివేకానందను మరియు నేతజీ సుభాష్ చంద్ర బోస్ లను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రపంచం సంస్థలను నిర్వహిస్తున్న వారిలో భారతీయులే అత్యధికమని గుర్తు చేశారు. రానున్న కాలంలో ప్రపంచం మొత్తం భారతదేశ సంప్రదాయాలను ఆచరించే పరిస్థితికి మారనున్నదని ప్రపంచ దేశాలు ఆకలితో అలమటిస్తుంటే వారిని అక్కున చేర్చుకుని ఆదరించిన అన్నపూర్ణ మన దేశమని అన్నారు. అందరూ సమిష్టిగా బాధ్యత తీసుకుని భారతదేశాన్ని ప్రపంచానికి తలమానికంగా నిలబెట్టేల కృషి చేయాలని అన్నారు. అనంతరం ఖేలో భారత్ క్రిడోత్సవం పోటీలలో గెలుపొందిన వారికి డి.ఎస్.పి లింగయ్య , సిఐఎస్ఐ డా.రాజేశ్వర్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందచేశారు. క్రీడల నిర్వహణ చేసిన పి. ఈ, టిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్, %ూదీఖా% సభ్యులు ఇంతియాజ్ ,చరణ్ ,వెంకటేష్ ,సతీశ్, ఓంకార, రేణుకా, నారాయణపేట సీఐ శివశంకర్, వెంకటేశ్వర్లు, ఎస్ఐ మీడియా మిత్రులు విద్యార్థులు పాఠశాలల పి ఈ టి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ భవన స్థల విషయంపై కలెక్టర్ ను కలిసిన దళిత సంఘాల నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, పక్కన ఉన్న ఎస్సీ కాలేజీ హాస్టల్ బిల్డింగు స్థలాన్ని, స్టేడియం గ్రౌండ్ కి ఇవ్వవద్దని కోరుతూ దళిత సంఘాల నాయకులు శుక్ర వారం కలెక్టర్ విజయేంది రబోయి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సి హాస్టల్ భవన స్థలాన్ని స్పోర్ట్స్ అతరిటీ శాఖకు ఇవ్వడం వల్ల దళిత విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని, వేల ఎకరాలు ప్రభుతత్వ భూములు ఉన్నా ఎస్సీ హాస్టల్ భవన స్థలాన్ని ఇతర శాఖలకు ఇవ్వడం సరి కాదని ఆందోళన వ్యక్తం చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్.కుర్మయ్య,జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కంచిమి లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సింగిరెడ్డి పరమేశ్వరి మాదిగ, బహుజన మహనీయుల శోభయాత్ర, జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు, మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీద గోపాల్, జై భీమ్ సేన జిల్లా అధ్యక్షులు కాలే నరేందర్, దళిత సంఘాల నాయకులు, మనోహర్, యాదగిరి, దినేష్ ఉన్నారు.కలెక్టర్ స్పందిస్తూ, పేద దళిత మహిళలు చదువుకునేందుకు, తప్పకుండా కృషి చేస్తానని, హామీ ఇచ్చారు.

## అర్హుల అందరికీ సంక్షేమ పథకాలు



**వెల్దండ. మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన అందరి లబ్ధిదారులకు అందుతాయని మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం ఖాయమన్నారు. ప్రజలు ఇలాంటి అపోలకు పోకుండా తమకు అవసరమైన సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి డాటా మొత్తం ప్రభుత్వం దగ్గర ఉందని ఆయన అన్నారు. డాటా ప్రకారం ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి జరుగుతుందన్నారు. అలాగే వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, చెరుకూరు, కంటోన్ పల్లి , మహాత్మా గాంధీ తండా, సిలోని భావి తండా, శంకర్ కొండ తండాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంక్షేమ భాగాల కోసం దరఖా చేసుకున్నా లబ్ధిదారుల లిస్టులను అధికారులు చదివి వినిపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విచారణ అనంతరం లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజాపాలన గ్రామసభలో పలువురు దరఖాస్తు చేసుకున్న నిజమైన లబ్ధిదారులకు పథకాల లిస్ట్ లో పేర్లు నమోదు కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్తిక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి , ఎంపీ ఓ లక్ష్మణ్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శంకర్, సూపర్డెంట్ రేవంత్ రెడ్డి, ఆ గామాల పంచాయతీ కార్యదర్శులు, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ యాదవ్ , సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, సురేందర్ గౌడ్ , కుమార్ నాయక్, నారాయణ నాయక్, రాజశేఖర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన గ్రామసభలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన గ్రామసభలు గత నాలుగు (ఈనెల21 నుండి24వరకు) రోజులుగా జరిగి శుక్రవారంతో ముగిసినవి, ఈ గ్రామసభలలో, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక జాబితాలను గ్రామసభలలో ప్రజలకు తెలియపరచడం జరిగింది. ఈ జాబితాలలో అర్హులైన లబ్ధిదారులు చోటు లభించని వారికి,వినతుల రూపంలో లబ్ధిదారుల నుండి అర్జీలను అధికారులు స్వీకరించారు. మండల పరిధిలోని లింగంపల్లి, నవాబుపేట్, హన్మసానిపల్లి, కామారం, మెట్టుగడ్డతండా, లోకిరేవు, కారుకొండ, పల్లెగడ్డ, రుద్రారం, కన్మన్ కాలువ, గురుకుంట వెంకటేశ్వరతాండ గ్రామాలలో శుక్రవారం గ్రామ సభలు ముగిశాయి, ఈ గ్రామ సభల గురించి ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ, ప్రజల నుంచి చాలా చక్కటి స్పందన వచ్చిందని, అక్కడక్కడ గ్రామాలలో లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు లేవని మా దృష్టికి వచ్చిందని, జాబితాలో పేర్లు లేని వారి నుండి వినతి పత్రాలను స్వీకరించామని,మా యొక్క7గ్రూపుల అధికారులందరికీ గ్రామ సభలలో సహకరించిన ప్రజలకు,నాయకులకు అందరికీ ధన్యవాదాలు అని అన్నారు. శుక్రవారం గ్రామసభ కార్యక్రమాలలోమండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం ,వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవో జయరాం నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ విక్రమ్, ఎంఎఓ కృష్ణ కిషోర్, డిటి గాయత్రి, ఆర్ఐ ప్రవీణ్ కుమార్,ఏపీవో జ్యోతి, జీవరత్నం, ఏవో ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలకంఠ, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీయూలో రెండో రోజు కొనసాగిన న్యాక్ బృందం తనిఖీలు



**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో రెండో రోజు శుక్రవారం న్యాక్ బృందం తనిఖీలు కొనసాగాయి. మూడు బృందాలుగా ఏర్పడి ఒక బృందం పీయూ క్యాంపస్ లో అన్ని విభాగాల పరిశోదన పత్రాలు పరిశీలించి, మధ్యాహ్నం ఫార్మసీ ఆడిటోరియం లో అల్యూమిని మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా చైర్మన్ రామ శంకర్ దూబే ఉద్యోగ అవకాశా లు ఏ విధంగా ఉన్నాయి అనే విషయం అడిగారు.బోధన, బోధనేతర సిబ్బందితో చర్చించి, సిబ్బంది సంక్షేమం కోసం సంస్థ ఏమి చర్యలు తీసుకున్నారు మరో బృందం కొల్లాపూర్ పీజీ సెంటర్ లో అన్ని విభాగాలాను పరిశీలించి, వనపర్తి పీజీ సెంటర్ లోనూ తనిఖీలు చేశారు. మరో బృందం గద్వాల్ పీజీ సెంటర్ నూ పలు డాకుమెంట్స్ పరిశీలించారు. న్యాక్ పీర్ టీం సభ్యులతో వీసీ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ చెన్నప్ప ,ఐ క్యూ ఏ సి డైరెక్టర్ డా మధుసూదన్ రెడ్డి ,వివిధ కాలేజీ ల ప్రిన్సిపాల్స్ డా చంద్రకిరణ్, డా బషీర్ అహ్మద్ ,డా రవికాంత్ ,డా మార్క్ పోలోనియస్, డా చావ్వా వెంకట్ రెడ్డి , డా భగవంత్ రెడ్డి ,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

### - జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని 22వ వార్డులో వార్డు కౌన్సిలర్ భోజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు సభకు అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ దేవా సహాయం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించేందుకు అధికారులు కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, వార్డ్ కౌన్సిలర్ బోజిరెడ్డి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ డ్రైవర్ అవార్డు అందుకున్న అంబటి పల్లి వాసి



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రజా రథసారథి గా ఎంతో బాధ్యతగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో విశేషంగా కృషి చేస్తూ ప్రజలతో ఆర్టీసీ అధికారులతో మన్ననలు పొందుతు ఉత్తమ డ్రైవర్ అవార్డు అందుకున్న మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బత్తుల జంగయ్య పలువురు ప్రశంసించారు. జాతీయ రోడ్డు, భద్రత వారోత్సవాల భాగంగా నాగర్ కర్నూల్ బస్ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలలో ఉత్తమ డ్రైవర్ అవార్డుకు ఎంపికై ద్వితీయ స్థానంలో నిలిచిన బత్తుల జంగయ్యను శుక్రవారం నాగర్ కర్నూల్ డిటిఓ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఘనంగా సన్మానించారు. ఉత్తమ డ్రైవర్ అవార్డు అందుకున్న సందర్భంగా అంబటిపల్లి గ్రామంలోగ్రామస్తులు జంగయ్యకు అభినందించారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన యువ నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల నూతన తహశీల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఉలువల దయాకర్ రెడ్డిని లోకూర్తి గ్రామానికి చెందిన యువకులు %జుం=% భవన్ %ఖంర్ నముశ్రీష్ఠ ఎశీ-శీతీనఱఅఘ్‌శీతీ% సాయికిరణ్ ముదిరాజ్ మరియు %వీదీజ% సంచార కులాల నారాయణ పేట జిల్లా అధ్యక్షులు జోగి రాజు శాలువాతో ఏంఆర్‌ఓని ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు. కొత్తగా వచ్చిన ఏం ఆర్ ఓ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి పనులు వేగంగా పరిష్కారిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చరణ్,శ్రీనివాస్, ఖాజా పాల్గొనడం జరిగింది

# రాజకీయాలకు అతీతంగా వనపర్తి పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

- మున్సిపల్ సిబ్బంది...ఆస్తి పన్ను సకాలంలో వసూలు చేసి వనపర్తి పట్టణ అభివృద్ధికి కృషి చేయండి
- గతంలో అనర్హులకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై విచారణ జరిపిస్తాం
- వనపర్తి మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఈనెల 26 న పదవి విరమణ చేయబోతున్న పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే.





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీ రోజున పదవీ విరమణ చేయబోతున్న వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ ను శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ఘనంగా సన్మానించారు. పార్టీలకతీతంగా వనపర్తి పట్టణంలోని అందరం పనిచేసి పట్టణాన్ని త్వరితగతిన పూర్తిస్థాయిలో పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు మున్సిపల్ సమావేశం అంటే స్నేహపూర్వక వాతావరణం లో అభివృద్ధి అంశాలపైనే చర్చించాలని పార్టీలకతీతంగా పరస్పర సహకారాలతో వ్యవహరిస్తేనే పట్టణంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా వార్డుల పరంగా కౌన్సిలర్లు పేర్కొన్న సమస్యలను ఆయన విన్నారు పార్టీలపరమైన భేదాభిప్రాయాలు లేకుండా 33 వార్డులలో ఒకే రకమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు అందరూ సహకరించాలని ఆయన సూచించారు వనపర్తి పట్టణంలో టాక్స్ లకు సంబంధించి వివరాలు సేకరించి నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో రోడ్డు కటింగ్ బాధితులకు కాకుండా ఇతరులకు కేటాయించినట్లు ఉన్న ఆరోపణలపై విచారించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు కౌన్సిలర్లు సైతం కలిసి రావాలని ఎమ్మెల్యే కోరారు పత్రికా మిత్రులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు సంబంధించినటువంటి విషయంలోను ఎలాంటి ఆధారాలు లేవని వాటిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న, పలు దశల్లో పురోగతిలో ఉన్న పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు వనపర్తి మున్సిపాలిటీ ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని అందుకు తాను అన్ని వేళల సహకారం ఉంటదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదవి కాలం పూర్తయ్య సందర్భంగా ఎమ్మెల్యే పట్టణంలోని కౌన్సిలర్లు అందర్నీ పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కమిషనర్ పూర్ణచందర్, 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బాలికలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉంది : ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి. బి.పాపిరెడ్డి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** బాలికలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి,జిల్లా న్యాయ సేవాదికర సంస్థ చైర్మన్ బి.పాపిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థల ఆదేశాల మేరకు జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పోలీస్ లైన్ హైస్కూల్ లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ బాలల హక్కులు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. బాలికల పట్ల చిన్నచూపు చూడవద్దని సూచించారు. బాలికలకు ఏ సమస్య వచ్చినా మొదటగా తల్లికి చెప్పాలని, స్కూల్ లో టీచర్ కు చెప్పాలని సూచించారు. గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే 1098 కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. బాలికల హక్కులను హరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు పాజిటివ్ ఆలోచనలను దినచర్యగా అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నామనే ఆందోళన అవసరం లేదని, మంచి క్వాలిఫైడ్ టీచర్లు ఇక్కడ ఉన్నారని అన్నారు. మేమంతా ఈ స్థాయికి వచ్చామంటే ప్రభుత్వ స్కూల్ లో చదువుకుంటేనే సాధ్యమైందన్నారు. అనవసర విషయాలపై ఆలోచనలు పెట్టుకోకుండా చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలన్నారు. బాలికల హక్కులు, రక్షణ, సంరక్షణ కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర తెలిపారు. స్కూల్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన, ఆపద వచ్చిన కమిటీ సభ్యులకు దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఫోక్సో చట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలు పాడిన పాటలను ఉద్దేశించి జిల్లా ఎస్.పి. డి జానకి మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళుతున్నారని, మనల్ని మనం తక్కువ చేసుకోవద్దని సూచించారు. నేటి సమాజంలో మహిళలు చాలామందికి వెళ్తున్నారని, అందుకు ఉదాహరణ తానేనన్నారు. పౌష్టికాహారం, విద్య, ఆరోగ్యం బాలికల హక్కు అని, వీటిపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. బలమైన భవిష్యత్తు కోసం ఆలోచించినప్పుడే డిజిటల్ ఇండియా 2025 లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. ప్రభుత్వం బాలికల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా బాల బాలికలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, బలమైన భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని అన్నారు. బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏఎంఓ డి.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సెక్రటరీ రామ్నాథ్ గౌడ్, సీనియర్ న్యాయవాది రవికుమార్ యాదవ్, డిసిపిఓ నర్మద, పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ, చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులు పల్లెమోని యాదయ్య, నాగభూషణం, శివన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు.

## ఏబీవిపి ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడలు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు కేంద్రంలో ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి పాలమూరు విభాగ్ సంఘటన మంత్రి , జాతీయ కార్యవర్గ సభ్యుడు నరేంద్ర మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక మరియు మానసిక దృఢతకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు విద్యార్థుల సర్వాంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, పోరాటపటిమ, జట్టు స్ఫూర్తి, సమరసత భావనలను అభివృద్ధి చేసేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఖేలో భారత్ పేరుతో దేశవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమంలో, గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, గెలుపోటములను పరిచయం చేసి, వారి జీవిత లక్ష్యాలను సాధించేందుకు సహాయపడడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జనవరి 23నుండి 26వరకు స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కళాశాలలు మరియు పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యురాలు సౌమ్య, పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, నగర కార్యదర్శి బదిగే శివప్రసాద్, శివరాం, శ్రావణి, నవ తేజ, అనుదీప్, సిద్ధార్థ్, జయంత్, మహేష్, కార్తీక్, నవీన్,బలరాం, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోమాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకట్రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో బాలికల హక్కులు, ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడానికి జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతియేటా జనవరి 24వ తేదీ జరుపుకుంటారు.బాలికల హక్కులు ,విద్య, శ్రేయస్సు గురించి అవగాహన పెంచడానికి, సమాజంలోలింగ అసమానతలను నిర్మూలించేందుకు జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తారని అన్నారు. పాఠశాలలో గల బాలికలతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు అధ్యాపకులు బృందం పాల్గొన్నారు.

## సైదులు దర్గా గందోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి



**వెల్దండ మేజర్ న్యూస్.** మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలోని సైదులు దేవుని దర్గా గందోత్సవంలో శుక్రవారం టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సైదులు దర్గా గందోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మున్ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా గణంగా జరుపుకోవాలని కోరారు. ఈ సంధర్భంగా గందోత్సవంలో పాల్గొన్న భక్తులు, గ్రామస్తులు మాట్లాడుతూ.సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి సైదులు దేవుని దర్గా వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ . 2.50.లక్షల తో రేకుల షెడ్ నిర్మాణం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు. గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన బాలురు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన జిల్లాస్థాయి బాలబాలికల జూని యర్స్ టెన్నికాయిట్ ఎంపికలలో మక్తల్ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు గౌతం, విశాల్ పాల్గొని ,టెన్నికాయిట్ క్రీడలలో క్రీడా మెలకువలను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హెన్రీ, పిఈటి స్వప్న సంతోషాన్ని వ్యక్తపరుస్తూ విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు ఎంపికైన బాలురు ఈనెల 26న హైదరాబాద్ అంబర్ పేట్ ప్లే గ్రౌండ్ లో జరుగు రాష్ట్ర స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటారని బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హెన్రీ తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన బాలురను అందుకు కృషిచేసిన నూతనంగా విచ్చేసిన పర్మనెంట్ పి ఈ టి స్వప్నను,ఫ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప, డి వై ఎస్ ఓ వెంకటేష్, జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పాఠశాల ప్రిన్సిపాల్ హెన్రీ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శివప్రసాద్, కాళేశ్వర్, మారుతి, శ్రీనివాసులు, విద్యార్థులు అభినందించారు.

## అండర్‌పాస్‌ను పరిశీలించిన మున్సిపల్ ఛైర్పర్సన్, కమీషనర్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బాదేపల్లి రైల్వే అండర్ పాస్ ను మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ జి లక్ష్మారెడ్డి శు క్రవారం పరిశీలించారు. పాత బజార్ గాంధీ విగ్రహం నుండి బాదేపల్లి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న అండర్ పాస్ ప్రాంతం చీకటిగా ఉన్నందున లైట్లు వేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి , మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, వార్డు కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్,కోట్ల ప్రశాంత్ రెడ్డి, కుమ్మరి రాజు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. రైల్వే శాఖ అధికారులతో ఒకసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని, ఆ లోపు ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ సాదిక్,ఎలక్ట్రిషన్లు ఆకుల వెంకటేష్, ఎండి కరీమ్ కు ఆదేశాలు ఇచ్చారు.

## మిట్టపల్లి వెంకటేష్ ను కలిసిన ముత్యం యాదవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ ను హైదరాబా దులోని ఆయన నివాసంలో శుక్రవారం కల్వకుర్తి కాంగ్రెస్ యువజన నాయ కులు ముత్యం యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగిందని ముత్యం యాదవ్ తెలిపారు, కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల ప్రధాన సూత్రదారి, సైబర్ నేరాస్తుడు వర్త్యావత్ రమేష్ నాయక్ అరెస్ట్

- రూ. 80 లక్షల ఆస్తుల జప్తు కియా సోనెట్ కారు స్వాధీనం
- గ్రామాలలో నిరుద్యోగ యువతను టార్గెట్
- కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించిన పోలీసులు




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలోని తండాలు ఇతర చుట్టుప్రక్కల గ్రామాలలోని అమాయక యువకులకు డబ్బు ఆశ చూపి సైబర్ నేరాల వైపు మళ్ళించి వారి బంగారు భవిషత్తును ఆగం చేసిన సైబర్ నేరాల ప్రధాన సూత్రదారుడు కరడుగట్టిన సైబర్ నేరగాడు వర్త్యావత్ రమేష్ నాయక్ ఏ లడ్డు రమేష్ ఈ రోజు పట్టుబడ్డాడు. శుక్రవారం రోజు వనపర్తి పట్టణంలోని సీఐ కార్యాలయంలో వనపర్తి సైబర్ క్రైం డిఎస్పీ,%చీదీ%, రత్నం, వనపర్తి సీఐ, క్రిష్ణ తెలిపిన ప్రకారం వివరాలు గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి రెండు రాష్ట్రాలకు సంబంధించిన అమాయక ప్రజలను ఇండియా బుల్స్/ధని అలాగే ముద్ర లోన్స్ పేరు మీద సైబర్ నేరాల ద్వారా దోచుకుంటున్న అనేక సైబర్ నేరస్తులను, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్/ డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ షికా గోయల్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటి బ్యూరో డిఎస్పీ %చీ.దీ%. రత్నం వనపర్తి డిఎస్పీ వేంకటేశ్వర రావు, మరియు ఫైబర్ సెక్యూరిటీ, వనపర్తి జిల్లాపోలీసు అధికారులు మరియు సిబ్బంది సహకారంతో ఇప్పటికి (29) మంది సైబర్ నేరస్తులను అరెస్ట్ చేసి జైలుకు పంపిన విషయము తెలిసినది, అందులో భాగంగా ఈ రోజు తేదీ:24-01-2025 వాడు ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలోని తండాలు మరియు చుట్టు ప్రక్కల గ్రామాలలోని యువకులకు డబ్బు ఆశ చూపి సైబర్ నేరాలకు వైపుకు మళ్ళించి వారి బంగారు భవిషత్ లను నాశనం చేసిన, సైబర్ నేరాలకు ప్రధాన సూత్రదారుడైన కరడు గట్టిన సైబర్ నేరస్తుడు వర్త్యావత్ రమేష్ నాయక్ ఏ లడ్డు రమేష్ / సేవాలాల్ తండా %ప్ర/శీ% బలిజపల్లి గ్రామం, పెద్దమందడి మండలము ఈ రోజు పట్టివేత,కేసు పూర్వపరాలకు వెళ్ళినట్లైతే: తేదీ:20-02-2024 నాడు మధ్యాహన సమయంలో ఆలకుంట రాముడు పుల్గరచెర్ల గ్రామం వీపనగండ్ల మండలం కు చెందిన %ణజీ% వెంకటేష్ అనే సైబర్ నేరస్తుడు రమేష్ మరియు బీహార్ రాష్ట్రానికి చెందిన ఇతర సైబర్ నేరస్తుల సహకారంతో, ఫోన్ చేసి మీకు 2 లక్షల రూపాయలు లోన్ మంజూరు అయిందని అందుకు గాను మీరు ముందుగానే ఇన్సురెన్స్, డబ్బులు చెల్లించవలసి ఉంటుందని వారికి గూగుల్పే ద్వార, డాక్యుమెంటేషన్ చార్జీల పేరిట విడతల వారీగా సుమారు రూ. 33,993/- లు ఆన్లైన్ పంపించి మోసపోయినాడు. ఇట్టి కేసు విచారణలో భాగంగా నిందితుడు వర్త్యావత్ రమేష్ నాయక్ ఏ లడ్డు రమేష్ తెలిపిన వివరాల ప్రకారంగా! తన తండా వాసులు మరియు ఎర్రగట్టు తాండా పామిరెడ్డిపల్లి ముందరి తాండ , ఛీకర్ చెట్టు తాండ, పిల్లికుంట తాండ, మరియు ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలోని సూర్తి తండా, కనకాపూర్ తాండా మరియు వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది యువకులను సైబర్ నేరాలు చేసేందుకు ఢిల్లీ, కోల్ కత, మరియు పాట్నాలకు పిలిపించి వారికీ శిక్షణ ఇచ్చి వారితో రోహిత్ ఏ రాజు భాయ్ ఏ సోను, పవన్. జి . రాజు ఏ రాజు భల్లం, శివకుమార్ ఏ శంకర్ జీ,పంకజ్ మరియు అంకిత్ సహకారంతో సైబర్ నేరాలు చేపించి, వారు వసూలు చేసిన డబ్బులలో నుంచి వారి వాటా కింద 30% డబ్బులు ఇప్పించి, తానుపై తెలిపిన బీహార్ రాష్ట్రానికి చెందినా వారి ద్వార కమిషన్ డబ్బులు తీసుకోనేవా డు. ఆ విధంగా నిందితుడు ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల కంటే ఎక్కువగానే సంపాదించి నాడు, ఈ క్రమంలో నేరస్తుడికి సహకరించిన అతని అన్న చంద్రశేకర్ మరియు అతని అమ్మ గోపమ్మని కూడా ఇట్టి నేరము నందు నేరస్తులుగా చేర్చటమైనది,నిందితుడు సైబర్ నేరాల ద్వార సంపాదించిన డబ్బులతో తన తండాలో సుమారు 45 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఇల్లు కట్టించినాడు, వనపర్తి పట్టణంలో సూర్యనంద్ర స్కూల్ సమీపంలో 24 లక్షల రూపాయలు విలువగల రెండు ప్లాట్లను కొనుగోలు చేసి వాడు, 12,50,000/- రూపాయల విలువ గల కియా సోనెట్ కార్ కొనుగోలు చేసినాడు, మిగిలిన డబ్బులను తన జల్సాలకు ఖర్చుపెట్టినాడు, సైబర్ నేరాలకు పాల్పడి వర్త్యావత్ రమేష్ నాయక్ ఏ లడ్డు రమేష్ సంపాదించిన ఆస్తుల వివరాలు!- 1) తన తండాలో ఆధునిక వసతులతో దాదాపు 45 లక్షలతో కట్టిన ఇల్లు. 2) వనవర్తిలో సుమారు 24 లక్షల విలువ గల రెండు ఇంటి ప్లాట్లు. 3) 12,50,000/- రూపాయల విలువగల కియా సోనెట్ కారు. 4. ఒక మొబైలు ఫోన్, ఈ సందర్భంగా కారు, మొబైలు ఫోన్ మరియు స్థిరాస్తి పత్రాలు జప్తుచేసి కోర్టుకు సమర్పించడం.ఇట్టి నేరస్తున్ని ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ గురించి పనపర్తి కోర్ట్ లో హాజరు పరుచబడును.ఇట్టి కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోడైరెక్టర్/ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీమతి షికా గోయల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా రావుల గిరిధర్ అధ్వర్యంలో, జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ . %చీ.దీ%. రత్యం, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, ఫైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్సై,. రవి ప్రకాష్,వీపనగండ్ల ఎస్సై, రాణి, జిల్లా పోలీసు సిబ్బంది మరియు ఫైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్, జి.నగేష్, కానిస్టేబుళ్ళు, నర్సన్ గౌడ్, సత్యం, విజయ్ సహకారంతో వనపర్తి సీఐ, యం కృష్ణయ్య ఇట్టి కేసును దర్యాప్తు చేపట్టి కేసులు చేదించారు

## క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పాలిటెక్నిక్ కళాశాల క్రీడలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎం ఎల్ ఏ మాట్లాడుతూ, క్రీడలకు ఈ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, అలాగే అధ్యాపకులు విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యం వెలికి తీసి వారికి ఇష్టమైన క్రీడల్లో శిక్షన ఇప్పించాలని ఆయన చెప్పారు. అందుకు తన సహకారం ఉంటుందన్నారు. మహబూబ్ నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న ఎన్ సి సి యూనిట్ రాష్ట్ర స్థాయి శిక్షణ ఏర్పాటు కోసం నిధులు ఇస్తినని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను కూడా అప్ గ్రేడ్ చేసుకోవడం ఎంతైనా అవసరమని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారధ్యంలో రెండు సంవత్సరాల కాలంలో 2 లక్షల 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చారని ఆయన గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాల కల్పన కల్పించేందుకు ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి.మోహన్ బాబు, డిటిఓ వి.శ్రీనివాస్ , పిడి ఎ.శ్రీకాంత్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బలిజపల్లి జిల్లా పరిషత్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బలిజపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులే తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కటి ప్రతిభను కనబరచడం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్‌గా ఉదయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారిగా జోత్స్న, ఎంఈఓగా తులసి, ప్రధానోపాధ్యా యరాలుగా అమూల్యతో పాటు 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పీఈటిలుగా తొమ్మిది మంది, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లుగా, 6 మంది అటెండర్లుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి పూజిత మరియు మల్లేష్, రెండో బహుమతి యశ్వంత్ లు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు మంజులత బలిజపల్లి ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీల బృందం పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ ఎన్నిక : పట్టణ అధ్యక్షుడిగా దేపల్లి రాజేష్



**జడ్చర్ల మేజర్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ జడ్చర్ల పట్టణ కమిటీ అధ్యక్షుడిగా దేపల్లె రాజేష్ ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాజు, శివకుమార్, చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శిగా సుంకసారి శివప్రసాద్, కార్యదర్శులుగా తుంగ ప్రభు, సాయి కుమార్, కుమార్, కోశాధికారిగా తప్పేట విజయ్, అశోక్, ముఖ్య సలహాదారులుగా శ్రీను, ప్రకాష్, వంశీకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రమేష్, రాఘవేంద్ర, సత్యం, మహేష్, సంజీవ, మహేష్, కే.రవీందర్, టి.రఘు, మల్లికార్జున్, అమరేశ్వర్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దేపల్లి రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు 7న జరిగే లక్ష డప్పుల సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కల్వకుర్తిలో ఆర్టీసీ కార్మికుల నిరసన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్-సిఐటియు) అండ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్ డబ్ల్యూ యు -ఐఎన్టియుసి ) పిలుపు మేరకు శుక్రవారం కల్వకుర్తి ఆర్టీసీ బస్ డిపో వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ బస్సుల పథకాలలో సవరణలు చేయాలని, ఆర్టీసీలే నేరుగా విద్యుత్ బస్సులు కొని నడిపేలా విధానంలో సవరణ చేసి నిధులు సమకూర్చాలని డిమాండ్ చేశారు, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీ, ఇన్సెంటివ్ లు ఆర్టీసీలకు ఇవ్వాలన్నారు. ప్రజల అవసరాల మేరకు బస్సులు పెంచాలని, హరితహారం, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద నిధులు ఇవ్వాలని నాయకులు పేర్కొన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ -2019 లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి నాగయ్య, రీజియన్ ఉపాధ్యక్షుడు రాంచందర్, నజీర్, శివరాం, ఎస్ డబ్ల్యూ నాయకులు దారా సుందర్ తదితరులు ఉన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

### - కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** చేపల వేటకు వెళ్లి వనపర్తి పట్టణం 6వ వార్డుకు చెందిన మత్స్యకారుడు వెంకటేష్ శుక్రవారం మృతి చెందాడు సమీపంలోని కుంటలోకి చేపల వేటకు వెళ్లి మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా ఆసుపత్రి మార్చురీలో గల మృతుడు వెంకటేష్ మృతదేహం వద్ద నివాళు లర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా యువకుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన కమిటీ



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** ఈనెల 31 2025 నుండి 3 2 2025 వరకు నిర్వహించనున్న శ్రీ జోగులాంబ అమ్మ వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు 25 25 నుండి ఒకటి మూడు 2025 శనివారం వరకు నిర్వహించనున్న శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు మరియు ఈవో మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ని, గద్వాల యం.ఎల్.ఏ. శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ శ్రీ బి.యం. సంతోష్ ని ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు జయరాముడు, జగన్మోహన్ నాయుడు, నాగ శిరోమని, చంద్ర శేఖర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, గోపాల్, సరస్వతి, జి. వెంకటేశ్వర్లు, ఉప ప్రధాన అర్చకులు %డ% ఎక్స్ ఆఫీసియో సభ్యులు డి. ఆనంద్ శర్మ, అర్చకులు ధనుంజయ శర్మ, విక్రాంత్ శర్మ, వెంకట కృష్ణ శర్మ, జూనియర్ అసిస్టెంట్ కే. చంద్రయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు



**కోస్గి మేజర్ న్యూస్:** జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు మండల తహశీల్దార్ శ్రీనివాసులు, మండల విద్యాధికారి శంకర్ నాయక్ లు తెలిపారు.శనివారం నాడు నిర్వహించే జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కార్యాలయం నుండి శివాజీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించబడునని వారు తెలిపారు.18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు.అదే విధంగా పాఠశాలలో మధ్యహన్న భోజనాన్ని పరిశీలించారు.

# పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయొద్దు

### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తాల శంతన్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వంవిద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబ్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయొద్దని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా విద్యార్థులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అచ్చంపేట శాఖ మరియు ప్రగతి కాలేజ్ మరియు చైతన్య కాలేజ్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న 8200 కోట్ల స్కాలర్షిప్స్ , మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంతన్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో గత ప్రభుత్వపాలనలో విద్యార్థుల చదువుల గురించి ఆలోచించకుండా విద్యా వ్యవస్థను ఏ విధంగా నిర్లక్ష్యం చేసి చేసిన తప్పుని ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అదే తప్పును పునరావృతం చేస్తున్నది అని తెలిపారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 8200 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రగతి కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేష్, ఇంటర్ ప్రిన్సిపల్ మల్లయ్య, చైతన్య కాలేజ్ ప్రిన్సిపాల్ రవి , కాలేజ్ లెక్సలైట్స్ ఏబీవీపీ కార్యకర్తలు గణేష్, అనిల్ ,విజయ్, విగ్నేష్, హరీష్ ,సాయి, నికిష్ ,మహేష్ ,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రతను కలిగి అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుందని ఆర్డిఓ రామచంద్రనాయక్, డి.ఎస్.పి లింగయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ నారాయణపేట డిపో ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శ్రీ సత్యనారాయణ చౌరస్తాలో పాఠశాల విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. అనంతరం స్థానిక డిపోలో డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ డ్రైవర్లను సన్మానించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో, డీఎస్పీలతో పాటు ఆర్టీవో మేఘా గాంధీ, సీఐ శివకుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ అంటేనే ప్రయాణికులకు ఎంతో నమ్మకమైన సంస్థని, వారి భద్రతపై డ్రైవర్, కండక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బస్సు నడిపేటప్పుడు తొందరపాటు లేకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. డిపో మేనేజర్ లావణ్య మాట్లాడుతూ.. గతంలోనూ అతి తక్కువ ప్రమాదాలు జరిగినప్పటికీ, ఈ ఏడాది ప్రమాద రహిత డిపోగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. డిపో ఆవరణలో మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఉత్తమ డ్రైవర్లకు సన్మానం : నారాయణపేట, కోస్గి డిపోలలో అత్యధిక కాలం ప్రమాదాలు జరగకుండా వాహనం నడిపిన ఉత్తమ డ్రైవర్లను ఎంపిక చేసి సన్మానం చేశారు. బద్రి నాయక్ (28 ), కృష్ణయ్య (27 ), బాల నాగయ్య (25) లు విధుల్లో చేరినప్పటి నుంచి ఎలాంటి ప్రమాదాలు చేయకుండా బస్సులు నడపడంపై వారి కుటుంబ సభ్యులను పిలిచి అభినందించారు. అదేవిధంగా డ్రైవర్స్ డే ను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన మసిర (మాడ్రన్ స్కూల్), శ్రీలేఖ (కృష్ణ గోకులం స్కూల్) శిరీష (శ్రీ హంసవాహిని స్కూల్), చిత్రలేఖనంలో శ్రీలత (నారాయణ స్కూల్), అశ్విని (ప్రభుత్వ గ్రౌండ్ స్కూల్) విద్యార్థులకు బహుమతులు అందించారు. అంతకుముందు డిసెంబర్ నెలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్, కండక్టర్లకు ప్రగతి చక్రం అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన బిజెపి నర్వ మండల నూతన అధ్యక్షులు తీలేటి అజిత్ సింహారెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నర్వ మండల నూతన అధ్యక్షునిగా ఎనికైన తర్వాత మొదటిసారిగా మన పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ డీకే అరుణమ్మ గారిని మరియాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ని,మహబూబ్నగర్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ని కలవడం జరిగింది. వారి యొక్క అండదండలు మా నర్వ మండల ప్రజల పైన ఉండాలని కోరడం జరిగిందని బిజెపి నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహారెడ్డి తెలిపారు.. మా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని పలు గ్రామాలకు నేటికీ బీటీ రోడ్డు సౌకర్యం లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చర్చించడం జరిగింది అని అన్నారు. నర్వ నుండి లక్కడిదొడ్డి, కొత్తపల్లి,పెద్ద కడుమూరు, గ్రామాలకు మరియు, నర్వ నుండి రాజు పల్లి గ్రామానికి, మరియు నాగిరెడ్డిపల్లి నుండి ఉంద్యాల వరకు, నర్వ మండల కేంద్రం నుండి రాంపూర్ గేట్ వరకు మరీ అద్వాన పరిస్థితి గా ఏర్పడిన రోడ్డు గురించి ఎంపీ డీకే అరుణమ్మకు తెలిపామని అన్నారు.. మరియు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నిధులు ఈ రాష్ట్ర ప్రభుత్వం మేమే ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటూ ప్రజల దృష్టిని తప్పు దోవ పటిస్తుంనారు అని తెలియజేశారు. వాటి గురించి ఏది నిజం ఏది అబద్ధం ప్రజల్లోకి ఎలా చేరవేయాలో సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. హడావిడిగా వచ్చి నర్వ మండల కేంద్రం నుండి జక్కనపల్లి వరకు బీటీ రోడ్డు శాంక్షన్ అయిందని సర్వేలు చేసి పూజలు చేసి వెళ్లిన మన మక్తల్ శాసనసభ్యులు ఇప్పటివరకు ఆ రోడ్డు గురించి ఎలాంటి ముందడుగు వేయలేదు, మరియు మండల కేంద్రంలోని జాంద్రగుట్ట ప్రాంతంలో హడావిడి చేసి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అన్నారు. స్కూల్ అన్నారు ఆ హడావిడులన్నీ ఎటు పోయావో తెలియదు వీటన్నిటికీ మన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు సమాధానం చెప్పాలని నర్వ మండల భారతీయ జనతా పార్టీ తరపున మరియు సామాన్య ప్రజల తరఫున కోరుతున్నాము అని తెలిపారు. వాటి శాంక్షన్ ప్రొసీడింగ్స్ వచ్చాయన్నారు వాటిని బహిర్గతం చేయాలని బిజెపి నర్వ మండల అధ్యక్షులు తెలేటి అజిత్ సింహారెడ్డి కోరారు.

## బాలికల అభివృద్ధితోనే దేశ పురోభివృద్ధి ؛సివిల్ కోర్టు న్యాయమూర్తి రజని



**అమరచింత, మేజర్ న్యూస్:** సమాజంలో బాలికల సమగ్ర అభివృద్ధి తోనే దేశపు పురోభివృద్ధి జరుగుతుందని సివిల్ కోర్టు న్యాయమూర్తి వి. రజని అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ లోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి.రజని హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. సమాజంలో బాలురతో పాటు బాలికలు సమానంగా అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు చేయూతనిస్తూ తమ తమ పిల్లలను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. బాలికల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పలు చట్టాలను తీసుకొస్తున్నారని ఆమె అన్నారు. విద్యార్థులందరూ మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సఖి లీగల్ కౌన్సిల్ సభ్యుడు కృష్ణయ్య, ఎంఈఓ భాస్కర్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతమ్మ, ప్రధానోపాధ్యాయుడు కర్ణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యుడు సయ్యద్ కలాం పాషా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ వెంటిలేటర్ పంపిణీ చేసిన రమేష్ ముదిరాజ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కేశవాపూర్ గ్రామపంచాయతీలో ఉన్న పల్లె దవాఖానకు సొంత ఖర్చుతో 50,000 ఖర్చు పెట్టి ఆక్సిజన్ వెంటిలేటర్ కాంగ్రెస్ నాయకులు రమేష్ ముదిరాజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఆక్సిజన్ వెంటిలేటర్ అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో పలుసేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలియజేశారు. నిరుపేదలకు సేవ చేయడమే నాలక్ష్యం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు బత్తుల మొగులప్ప, శంకర్ , డీలర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా డ్రైవర్స్ డే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** డ్రైవర్స్ డే సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు. ఈ సందర్భంగా రామ్ రహీం లోకల్ ఆట యూనియన్ నాయకుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ కూడా బండి చూసి నడపాలని, ఆర్టీవో రూల్స్ పాటించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, మనము మంచిగా నడిపిన అవతలి నుండి వెహికల్ ఎలా వస్తుందో తెలియదు కాబట్టి జాగ్రత్తగా బండ్లు నడపాలని అన్నారు. ప్రతి డ్రైవర్ జాగ్రత్తగా పనులు నడపాలని మన మీద ఆధారపడి మన కుటుంబాలు ఉన్నాయని గుర్తు చేసుకోవాలని సూచించారు. మనమేదన్న తప్పు చేస్తే ఆక్సిడెంట్ జరిగే ప్రమాదాలు ఉన్నందున ఇతర కుటుంబాలకు కూడా ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటదని, గుర్తుంచుకొని వాహనాల నడపాలని అన్నారు.ఆర్టీవో రూల్స్ పాటిస్తూ జాగ్రత్తగా నడపాలని, సహచర డ్రైవర్లకు డ్రైవర్స్ డే శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహబూబ్ అలీ, వెంకటేష్, అషు, ఉస్మాన్,అఖిల్,హరి సింగ్,కాజామియా, అఖిల్, శ్రీనివాసచారి, షౌక త్,అశోక్, ముస్తాక్, చందు, అజ్జు, చాందు, లక్ష్మయ్య, శంకర్, కాజా, మీడియా ఇంచార్జ్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## 18వవార్డులో ప్రజా పాలన గ్రామసభ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే సదుద్దేశంతో గురువారం అచ్చంపేట పట్టణంలోని 18 వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు అప్లికేషన్, ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్,స్వీకరించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ శ్యాంసుందర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, కో-ఆప్షన్ మెంబర్ ఖాదర్, రఘురాం, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బిఆర్ఎస్ నాయకుని మృతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు పిట్టల నిరంజన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలై శుక్రవారం ఉదయం హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.నిరంజన్ మృతి పట్ల మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరంజన్ మృతి పార్టీకి తీరని లోటని,బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట్ మండలం ఒక గొప్ప నాయకుని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాదేమోని నరసింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,మాజీ ఏఎంసి చైర్మన్ లక్ష్మయ్య,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,కొల్లూరు మాజీ సర్పంచులు రాజు,రఘు,బిఆర్ఎస్ యువత అధ్యక్షులు శ్రీనివాసులు,యువత ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్,చౌదూర్ సబీల్,పలువురు నాయకులు నిరంజన్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్‌లోని ఎస్బిఐ లైఫ్ కార్యాలయంలో శుక్రవారం సీనియర్ డి, ఎస్, ఎమ్ శ్రీనివాసులు రెడ్డి బాదిత కుటుంబానికి భీమా చెక్కును అందించారు. జైనల్లిపూర్ గ్రామానికి చెందిన ఎం రమేష్ నాలుగేళ్ల కిందట ఎస్బిఐ లైఫ్ లో స్మార్ట్ స్కాలర్ పాలసీ తీసుకున్నారు. వరుసగా నాలుగేళ్ళు 50వేల రూపాయల చొప్పున ప్రీమియం కట్టారు. ఇటీవల ఆయన అకాల మరణం పొందడంతో బాధిత కుటుంబానికి భీమా పరిహారం 5లక్షలు మంజూరు అయింది. ఈ సందర్భంగా బ్యాంకు అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ మిగిలిన కిస్తులు కట్టాల్సిన అవసరం లేదని, పాప పెళ్లికి మెచ్యూరిటీ కూడా అందుతుందని తెలిపారు.కేవలం స్కాలర్ పాలసీ ప్రత్యేకత అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ ఎ నర్సిములు, లైఫ్ మిత్రాలు పద్మావతి, రాఘవేందర్, అరుణ్, సిఎస్పి భాగ్యమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ



**చారకొండ, మేజర్‌న్యూ స్:** మండల కేంద్రలో శుక్రవారం ఉదయం బస్టాండ్ కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు. సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, వంగూరు సిపిఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా సీనియర్ నాయకులు, తన్నీరు మల్లయ్య, సిపిఐ చారకొండ మండల నాయకులు జెల్ల కృష్ణయ్య, మద్ది నారాయణరెడ్డి, జెల్ల బాలయ్య, మొగిళ్ల శ్రీను, ఏసారపు అశోక్ గౌడ్, జెసిబీ వెంకటయ్య గౌడ్, శంకరయ్య, రామకృష్ణ గౌడ్, జూలూరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి రైతు భరోసాకై దరఖాస్తులు ఆహ్వానం

### - మండల వ్యవసాయ అధికారి అనిల్



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం రైతు భరోసా యాసంగి 2024-25 కోసం అర్హులైన కొత్త పట్టాదారు పుస్తకాలు పొందిన రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అనిల్ శుక్రవారం తెలిపారు. 1 జనవరి 2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అన్నారు. లింగాల మండలంలో 242 మంది కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు ఉన్నారని వెల్లడించారు. వీరంతా రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి పొందడానికి అవసరమైన పట్టాదారు పాస్ పుస్తకం లేదా తహశీల్దార్ డిజిటల్ సంతకం అయినా జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన రైతు భరోసా దరఖాస్తు ఫారం ఈ పత్రాలను మీ క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తీర్ణ అధికారికి ఈ నెల 31 వరకు సమర్పించాలని సూచించారు. గతంలో పెట్టుబడి సహాయం వచ్చిన రైతులు తమ బ్యాంకు అకౌంట్ నెంబర్ మార్పులు కావలసిన రైతులు దరఖాస్తు ఫారం నింపి సమర్పించవచ్చని అన్నారు. 1 జనవరి 2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఏ) నుండి పొందబడిందన్నారు. డిజిటల్ సంతకం అయినా రైతులు మాత్రమే అర్హులన్నారు. ఇది వరకు రైతుబంధు డబ్బులు పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు.

## షెల్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా షెల్టర్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అడ్వకేట్ దత్తాత్రేయ హాజరై మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ఉచిత విద్యా నిర్బంధ హక్కు చట్టం -2009 ఆర్‌టిఈ -2009 అనేది 4 ఆగస్టు 2009న రూపొందించబడిన భారత పార్లమెంటు చట్టం, ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ లో ఉంది అని భారతదేశంలోని 6 నుండి 14 సంవత్సరాలు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడమే ఈ చట్టం ఉద్దేశ్యం,అని బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం, ఆడ శిశువు హత్యను ఆపే చట్టం పి.యన్.డి.టి. చట్టం అని దత్తాత్రేయ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సూర్య ప్రకాష్, సురేందర్, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య సీనియర్ ఉపాధ్యాయులు ప్రసన్న, రేణుక, సుభాషిణి, పరంజ్యోతి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** పీఆర్టీయూ తెలంగాణ ప్రాతినిధ్యం మేరకు కౌన్సిలింగ్ కు ఒప్పుకున్న జిల్లా కలెక్టర్ ,డీఈఓ ఇతర జిల్లాల నుండి వచ్చిన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని గురువారం డీఈవో కి ప్రాతినిధ్యం చేయగా డీఈఓ శుక్రవారం కలెక్టర్ కు విషయం తెలియజేసి కౌన్సిలింగ్కు ఒప్పించారు. దీనివల్ల ఉపాధ్యాయులకు ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా తమ యొక్క పాఠశాలలను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. శుక్రవారం రాత్రి వరకు ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టులు, వేకెన్సీ లిస్టులు విడుదల చేస్తారు. ఈ రోజు ఉదయం 11:30 గంటలకు ఆర్ వి ఎం సమావేశం మందిరంలో ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని డీఈవో తెలియజేశారు. స్పౌస్ పనిచేసే మండలంలో ప్లేస్ తీసుకుంటారు. ఈ సమావేశంలో పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు ,ప్రధాన కార్యదర్శి రమాకాంత్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ ,నవ పేట మండలం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ జిల్లా కార్యదర్శి నరసింహులు ,మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షులు ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తుల స్వీకరణ

### - ఏఈఓలు అనిత, సింధూజ,రజిని



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి 1-1-2025 లోపు కొత్తగా భూమి పట్టా పాస్ బుక్ వచ్చినవారు అప్లై చేసుకోవాలని మండలంలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ అదికారినీలు అనిత,సింధూజ,రజిని తెలిపారు. శుక్రవారం నాడు విలేకరులతో వారు మాట్లాడుతూ మండల రైతులకు కొన్ని సూచనలు చేశారు.రైతు భరోసా కోసం దరఖాస్తులు ఇచ్చేవారు భూమి పట్టా పాస్ బుక్,ఆధార్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు ఆయా క్లస్టర్ల ఏఈఓ లకు అందజేయాలని వెల్లడించారు. మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులను అధికారులకు సమర్పించాలని సూచించారు.

## విద్యార్థులకు ఓటు పై అవగాహన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** డాక్టర్.బిఆర్ఆర్ కళాశాలలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల సామాజిక శాస్త్ర విభాగం, యన్. యస్. యస్ ఆధ్వర్యంలో " పార్టిసిపేషన్ - ప్రజాస్వామ్యం " అనే అంశంపై ఉపన్యాస పోటీలను , " ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యత " అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న పరిణామాలను విద్యార్థులు అవగాహన చేసుకొని, భవిష్యత్తులో ప్రజాస్వామ్య వ్యవస్థను ఇంకా బలోపేతం చేయాలని, భవిష్యత్తులో రాజకీయాల్లోకి వెళ్లి ప్రజలకు మంచి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రవీణ్ కుమార్,రాఘవేంద్ర రెడ్డి, సదాశివయ్య, మాధురి, నందకిషోర్, నర్సింహులు, నరసింహ రావు, నాగరాజు ,కృష్ణవేణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పుడు డేటాతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

### - తెలంగాణ ఉద్యమనాయకుడు రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అనేకమైన హామీలు ఇచ్చి ఇప్పుడు పేద ప్రజలను జిరాక్స్ ల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా తప్పుడు సమాచారం సేకరించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని రామలింగం అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో చాలామందికి ఇందిరమ్మ ఇళ్లలో సర్వే చేసి ఫోటోలు తీసుకొని రేషన్ కార్డుల వివరాలు తెలుసుకొని గతంలో ఈ వివరాలపై అనేకమైన పలుమార్లు లబ్ధిదారులు అప్లై చేసిన మళ్లీ ప్రజా పాలనలో ఎవరి పేరు అయితే లేకుంటుందో మళ్లీ అప్లై చేయాలని చెప్పడం చాలా విడ్డూరమని అన్నారు. అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలలైనా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా పేద ప్రజలకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్వయాన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు తన నోటితోనే అనేక సభల్లో రైతు భరోసా 15000 ఎకరాకి ఇస్తానని చెప్పి ఇప్పుడు ఎకరాకు 6000 రూపాయలు ఇస్తానని చెప్పడం దుర్మార్గమని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు పేద ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీస్తూనే ఉంటారని ఆయన అన్నారు

# సీవీకే కప్ ఆల్ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన సీవీకే ఆల్ ఇండియా కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల క్రీడాకారులు జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు కృషి చేయాలని నల్లమల ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి ఐదు లక్షలు రెండవ బహుమతి మూడు లక్షలు మూడవ బహుమతి లక్షన్నర ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడల్లో నల్లమల ప్రాంత ఖ్యాతిని నలుమూలల చాటాలని అన్నారు. అండపల్లి జలంధర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి మల్లేష్, ఉమ మహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు లోక్య నాయక్ కౌన్సిలర్. గౌరీ శంకర్. సుంకరి నిర్మల బాలరాజు. నిర్వకులు రఘురాం, చంద్ర మోహన్, సాదిక్, నాయకులుపవన్.కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేనా

**- ప్రజా పాలన గ్రామసభలో అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు**

**- సంక్షేమ పథకాల అర్హుల జాబితా ఎంపికలో ఎన్నో అనుమానాలు**



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని మార్లబీడు,జాంపల్లి, మన్నాపురం, నిలహళ్లి గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభ ప్రభుత్వ అధికారుల అధ్యక్షతన నిర్వహించడంజరిగింది. ఈ గ్రామసభకు గ్రామంలోని ప్రజలు హాజరయ్యారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను అధికారులు గ్రామ సభలో విడుదల చేశారు. అయితే అధికారులు విడుదల చేసిన జాబితాలో కొంతమంది అర్హులైనప్పటికీ పేర్లు రాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పేర్లు రానివారి నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ప్రభుత్వం వితంతువులు, వికలాంగులు, కార్మికులకు, ట్రాన్స్ జెండర్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో అదిఅమలు కాలేదని గ్రామంలోని చాలామంది ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల జాబితాపై పరువురు అనుమానాలు వ్యక్తం చేశారు. వీటిపై ఉన్నతాధికారులు స్పందించి రీ ఎంక్వైరీ చేసి నిజమైన అర్హులను ఎంపిక చేయాలని ప్రజలు కోరారు.

## దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

**-మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల సేకరణ నిరంతర ప్రక్రియ అని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ 27వ వార్డులో కౌన్సిలర్ విజయకుమార్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు హన్మగళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వార్డు సభ ముగింపు కార్యక్రమానికి ఆమెముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఒక్కరు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా చివరి రోజు వార్డు సభకు దాదాపు 168 రేషన్ కార్డు దరఖాస్తులు, 100 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు అందాయని ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు హనుమ గల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, కుమ్మరి రాజు, స్థానిక నాయకులు కొంగలి నాగరాజు, కరాటే శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రశాంత్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి విజయవంతం చేయాల్సిందిగా పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. దీనికి సంబంధించి జాతీయ పతాకం ఏర్పాటు నుంచి సభావేదిక అలంకరణ, ప్రోటోకాల్ ప్రకారం వీఐపీలు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులకు అవసరమైన షామియానా (టెంట్లు) కుర్చీలు, కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆహ్వాన పత్రికలు పంపిణీ వంటి అన్ని రకాల అంశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కలెక్టర్ అధికారులకు వివరించారు. దీంతో పాటు పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బ్యారికేడ్స్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని, అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నందున అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులు కి సూచించినారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ.వో చంద్రశేఖర్ డిఎస్పీ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు శుక్రవారం. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని, హన్వాడ మండలం లోని కొత్తపేటలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామ సభ లో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు కోసం ప్రతి ఒక్కరి నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకొంటారని ఆయన చెప్పారు. ఏ ఒక్క పేదవాడు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలుమార్లు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసాతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఏకకాలంలో ఏ ప్రభుత్వం కూడా చేయనిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ని ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేశామని, మహిళల కోసం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని ఆయన గుర్తు చేశారు. పేదవారికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలబడుతుంది అని, ఈ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి కూడా లాభం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందించడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు పెట్టుకొనని వారు అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డి.అర్.డి.ఓ నర్సింహులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మక్సూద్, తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- పాలిటెక్నిక్ కళాశాలలో మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు తో కలిసి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక వైద్య శిబిరం, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదన కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చెల్లింపులు త్వరగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ఎంపిక చేసిన పాఠశాలల్లో పూర్తి చేసిన పనులకు త్వరగా చెల్లింపులు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మినీసమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు పై వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల నిర్వహించిన పనులకు సంబంధించి ఎం.బి.రికార్డు పూర్తి చేసి పూర్తి చేసిన పనులకు పెండింగ్ బిల్లులను చెల్లింపు చేయుటకుడీఈఓ కార్యాలయానికి వారంలోగా అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో జరిగిన పనులకు సంబంధించి ఫోటోలను, కమిటీ ధృవీకరణ సర్టిఫికెట్లను జతపరచాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఈఓ ప్రవీణ్ కుమార్, ఏ హౌసింగ్, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖలకి సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : ఊట్కూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757